ప్రజాశక్తి
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





## గుణదల మేరీమాత ఉత్సవాలు ప్రారంభం




మేరీమాత ఊరేగింపు, విద్యుద్దీపాల అలంకరణలో ఆలయం (కింద)

వార్తలు, చిత్రాలు మెయిన్, టాబ్లాయిడ్ 5వ పేజీల్లో

## పుస్తకాల పండుగ ప్రారంభం

వార్తలు, చిత్రాలు మెయిన్, టాబ్లాయిడ్ 5వ పేజీల్లో



పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న బిశ్వభూషన్ హరిచందన్, చిత్రంలో మంత్రి బొత్స, లక్ష్మీపార్వతి తదితరులు

# తగ్గుతున్న సాగు విస్తీర్ణం

- గత ఏడాదితో పోలిస్తే 11,883 ఎకరాలు తక్కువ
- రియల్ ప్లాట్లు, ఆక్వా చెరువులుగా మార్పు

**తగ్గిన సాగు విస్తీర్ణం వివరాలు**

| సంవత్సరం | సాగు విస్తీర్ణం (ఎకరాల్లో) | తగ్గిన విస్తీర్ణం (ఎకరాల్లో) |
|---|---|---|
| 2020-21 | 4,47,712.50 | ----------- |
| 2021-22 | 4,47,160.00 | 00552.50 |
| 2022-23 | 4,35,277.50 | 11,882.50 |
| గత రెండేళ్లలో తగ్గిన విస్తీర్ణం | | 12,435.50 |

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి**

రైతాంగానికి ఇస్తున్నంత భరోసా గతంలో ఎన్నడూ దక్కలేదని ప్రభుత్వం చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన కుదరడం లేదు. పెరిగిన ఖర్చులు, తగ్గిన రాబడి రైతన్నలను వ్యవసాయానికి దూరం చేస్తున్నాయి. వ్యవసాయ ప్రధానమైన జిల్లాలో గత మూడేళ్లుగా సాగు విస్తీర్ణం వరుసగా తగ్గుతూ రావడమే దీనికి నిదర్శనంగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23లో 11,883 ఎకరాల సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. ఇప్పటికే జిల్లాలో చెరకు సాగు సంక్షోభంలో పడింది. గిట్టు బాటు కాక పోవడంతో రైతులు సాగు విస్తీర్ణం తగ్గించారు. దీంతో హనుమాన్‌జంక్షన్, చల్లపల్లి ప్రాంతాల్లోని రెండు షుగర్ ఫ్యాక్టరీలు గతంలోనే మూతపడ్డాయి. పెట్టుబడి వ్యయం పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు, ధాన్యం సేకరణలో సమస్యలు రైతులను వెన్నాడుతున్నాయి. గత రెండు దశాబ్దాల్లో 60 వేల ఎకరాల వ్యవసాయ భూములు ఆక్వా చెరువులుగా మారిపోయాయి. మేత ఖర్చులు, విద్యుత్ ఛార్జీల భారం పెరగడంతో ఆక్వా సాగుసైతం రైతులకు గిట్టుబాటుకాని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ఆక్వా సాగుకు చెరువుల తవ్వకాలు తగ్గాయి. కరోనా అనంతరం విజయవాడ పరిసరాల్లోని వైఎస్ఆర్ తాడిగడప, పెనమలూరు, ఉయ్యూరు మండలాలతోపాటు గన్నవరం, హనుమాన్ జంక్షన్, గుడివాడ తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూములు ఎక్కువగా రియల్ వెంచర్లుగా మారిపోతున్నాయి.



బహుమతుల ప్రదానం చేస్తున్న దృశ్యం

వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు; మాట్లాడుతున్న ఎస్‌బిఐ డిజిఎం రంగరాజన్

# కేరింతల నడుమ ముగిసిన మహిళా ఫెస్ట్

- ఓవరాల్ ఛాంప్ సిద్ధార్థ లా కళాశాల
- ఆకట్టుకున్న బెస్ట్ ఫ్రం వేస్ట్

తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో రెండు రోజులుగా నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మహిళా ఫెస్ట్ విద్యార్థులను కేరింతలు నడుమ సందడిగా ముగిసింది. కళాశాల విద్యార్థినులు, మహిళలు వివిధ అంశాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు నృత్యాంశాలతో అలరించారు. సమాజంలో జరుగుతున్న అంశాలను ఎత్తి చూపుతూ ప్రదర్శించిన లఘునాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే 'బెస్ట్ ఫ్రం వేస్ట్'లో చక్కని ఆకృతులతో తయారుచేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల సృజనాత్మకతను తట్టిలేపింది



(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ 4వ పేజీల్లో)

# సిఎం వద్దకు మైలవరం పంచాయితీ

- అధిష్టానానికి తలనొప్పిగా నేతల తీరు
- మంత్రి జోగి, ఎంఎల్ఎ వసంత మధ్య ముదిరిన విభేదాలు







**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల పంచాయితీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వద్దకు చేరినట్లు ఆ పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. దీనిపై సిఎం ఏవిధంగా స్పందిస్తారో, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా నేతలతోపాటు కార్యకర్తల్లో ఆసక్తి నెలకొంది. ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి జోగి రమేష్ మంత్రిగా ఉండగా, ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంనకు వసంత కృష్ణ ప్రసాద్ ఎంఎల్ఎగా ఉన్నారు. వీరి మధ్య గత కొన్ని నెలలుగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది. రెండు గ్రూపులుగా విడిపోయిన నేతలు, కార్యకర్తలు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. దీంతో గ్రూపు తగాదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ విషయం గతంలోనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి దృష్టికి వెళ్లింది. అయినా ఇరు గ్రూపుల్లోనూ మార్పు కనిపించడంలేదు. కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి జోగి రమేష్ స్వగ్రామం ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గంలో ఉంది. దీంతో 2014లో జరిగిన ఎన్నిల్లో మైలవరం నుంచి వైసిపి అభ్యర్థిగా బదిలోకి దిగిన రమేష్ ఓడిపోయారు. తర్వాత 2019 ఎన్నికల్లో పెడన నుంచి పోటీ చేసి గెలుపొందారు. మరోవైపు మైలవరం నుంచి 2019 ఎన్నికల్లో వసంత కృష్ణ ప్రసాద్ గెలుపొందారు. అయితే పెడన నుంచి మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నా మైలవరం నియోజకవర్గాన్ని తన సొంత ప్రాంతంగా భావిస్తూ వస్తున్నారు మంత్రి జోగి రమేష్. ఈనేపథ్యంలో వీరిద్దరి మధ్య ఆది నుంచి ఆదిపత్య పోరు సాగుతూనే ఉంది. చాపకింద నీరులా విభేదాలు పొడచూపుతూనే ఉన్నాయి. జోగి రమేష్ మంత్రి అయిన తర్వాత మైలవరం నియోజకవర్గం అంశాల్లో ఎక్కువగా జోక్యం చేసుకోవడం పెరిగిపోయిందని మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ వైసిపి పెద్దలకు గతంలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఇరు గ్రూపులతో మాట్లాడిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి వారిని సముదాయించి పంపారు. ఇదిలా ఉంటే ఇటీవల మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలో ఓ వివాహ వేడుకకు మంత్రి జోగి రమేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి అనుచరులు ఎంఎల్ఎ వసంతపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిని ఎంఎల్ఎతోపాటు తని అనుచరులు సీరియస్‌గా తీసుకున్నారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరేందుకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అప్పాయింట్‌మెంట్‌ను వసంత కోరారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో అది కాస్తా వైసిపి సీనియర్ నేత మర్రి రాజశేఖర్ వద్దకు వెళ్లింది. వైసిపి ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్‌గా మర్రి వ్యవహరిస్తున్నారు. మంత్రి జోగిపై వసంత ఫిర్యాదు చేయగా, గతంలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వసంతపై జోగి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పరస్పర ఫిర్యాదుల సమయంలో ఇరు గ్రూపుల వారు బాహాబాహీకి దిగినట్లు తెలిసింది. ఈనేపథ్యంలో ఈ 'పంచాయితీ' సిఎం వద్దకు చేరినట్లు సమాచారం. బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ఇదే అంశంపై మంత్రి జోగి రమేష్‌తో ముఖ్యమంత్రి మాట్లాడినట్లు తెలిసింది. త్వరలో ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్‌నూ పిలిపించి మాట్లాడనున్నట్లు వైసిపి నేతలు చర్చించుకుంటున్నారు.

## లోకేష్‌తో టిడిపి భూస్థాపితం: వెలంపల్లి

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

జగనన్న పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. గురువారం స్థానిక 35వ డివిజన్‌లోని 191వ సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంతో పశ్చిమలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు మాజీ మంత్రి, పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ లోకేష్ తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తున్నాడని విమర్శించారు. ఆయన వెనుక జనం లేరన్నారు. వారాహి వాహనం సినిమాల వాళ్లకు అద్దెకు ఇస్తున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మణెమ్మ, బలసాని కిరణ్, 35వ డివిజన్ నాయకులు కార్యకర్తలు, శ్రీనన్నదళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల పరిధిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారంతో పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లిని వైఎస్ఆర్ సిపి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ గౌస్ మొహిద్దీన్ సత్కరించి,అభినందించారు.

## సిపిఎం నాయకురాలు నాగరత్నమ్మ మృతి

**ప్రజాశక్తి-గంపలగూడెం**

గంపలగూడెం మండలానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యురాలు, ఐద్వాలో చురుకైన పాత్ర పోషించి పార్టీకి శ్రమించిన అనుమోలు నాగరత్నమ్మ(95) గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమెకు నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. నాగరత్నమ్మ పార్టీలో నిరంతరం శ్రమిస్తూ మహిళా సంఘం నాయకురాలుగా అనేక పోరాటాల్లో ముందుపీఠిన నిలిచారు. నాగరత్నమ్మ మృతి పార్టీకి తీరనిలోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆమె భౌతికకాయంపై



సిపిఎం జెండాను ఉంచి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, మేకల నాగేంద్రప్రసాద్, కృష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహారావు, , గన్నవరం మండల కార్యదర్శి ఎం.ఆంజనేయులు, ఐద్వా ఎన్‌టిఆర్



నివాళులర్పిస్తున్న నాయకులు

జిల్లా కమిటీ అధ్యక్షురాలు ఎస్.కుమారి, సిపిఎం గంపలగూడెం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు చెరుకు వీరారెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపి, గుంటుపల్లి భద్రం, ఎన్ జే చారి, దివ్వెల నాగేశ్వరరావు, టి.శాంత కుమారి, టి.నాగమణి, ఎన్.సత్యంబాబు, మాజీ ఎంపీపీ చెరుకూరి రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ వేముల కస్తూరి, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు దిరిశాల వెంకట కృష్ణారావు, వైసిపి , టిడిపి నాయకులు, పలువురు ప్రముఖులు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కంట్రోల్ చైర్మన్ బి ఆర్ తులసీరావు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపన

**నందిగామ :**

నందిగామ పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే తలంపుతోనే చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని 8వ వార్డులో నగర పంచాయతీ సాధారణ నిధులు రూ.15 లక్షల అంచనా వ్యయంతో గడపగడపకు -మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షల అంచనా వ్యయంతో వెరసి మొత్తంగా రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 3 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం శంకుసాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఇ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ మాదుగుల నాగరత్నమ్మ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : కలెక్టర్

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను ప్రాధాన్యత ఇస్తానని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. విజయవాడలోని కలెక్టరేట్‌లో



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

తన అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను జగ్గయ్యపేట నియోజకవర్గంలో ముక్త్యాల, మాదిపాడు బ్రిడ్జి నిర్మాణానికి, అప్రోచ్ రోడ్డు స్థల సేకరణ, పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ, కమ్యూనిటీ భవన నిర్మాణం, రహదారి విస్తీర్ణలో భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లింపు వంటి ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. వీటిని పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముక్త్యాల వద్ద కృష్ణా నదిపై వంతెనను రూ.68 కోట్ల నాబార్డు నిధులతో వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందన్నారు.

## అక్రమార్కులపై చర్యలకు సిపిఎం వినతి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట మున్సిపాలిటీలో ఇంటి పన్నుల చెల్లింపులో నకిలీ బిల్లులతో లక్షలాది రూపాయలు స్వాహా చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జగ్గయ్యపేట మండలం సిపిఎం నాయకులు గురువారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పేట మున్సిపాలిటీలో నకిలీల దందా ఎక్కువైందని, ఆన్లైన్ చెల్లింపులు అయినప్పటికీ నకిలీ బిల్లులు తయారుచేసి లక్షలాది రూపాయలు స్వాహా చేయటంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వారిపై సమగ్ర విచారణ చేసి అవకతవకలు జరిగినటువంటి సొమ్మును రికవరీ చేసి, అక్రమాలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, కోటా కష్ణ దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**పెనుగంచిప్రోలు :** స్థానిక తుఫాన్ కాలనీలోని ఎంపీపీ పాఠశాలలోని జగనన్న గోరుముద్ద(మధ్యాహ్న భోజన పథకం)ను గురువారం సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా, రుచిగా ఉంటుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన ఆహారం,విద్యను అందించేందు ఎంతో కషి చేస్తోందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి జీ శ్యాం బాబు, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొండపల్లి కమిషనర్‌గా వెంకటేశ్వర్లు

**ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా గురువారం సిహెచ్ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొండపల్లి పురపాలక కమిషనర్‌గా పనిచేసిన పర్వతనేని శ్రీధర్ బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ గతంలో పిడుగురాళ్ళ మున్సిపాలిటీ రెవెన్యూ అధికారి (ఆర్వో)గా బదిలీ అయ్యారు. ఇప్పటివరకు డిప్యూటేషన్ పై కొండపల్లి కమిషనర్‌గా కొనసాగారు. తిరిగి తన స్థానానికి వెళ్ళవలసిందిగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఉత్తర్వులో పేర్కొన్నారు. నూతన కమిషనర్‌గా చీరాల మున్సిపాలిటీ మేనేజర్‌గా పనిచేస్తున్న సిహెచ్ వెంకటేశ్వర్లుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్తగా వచ్చిన కమీషనర్‌కు మున్సిపాలిటీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమీషనర్ వెంకటేశ్వర్లు గొల్లపూడిలోని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎంఎల్ఎను కలిసిన తహశీల్దార్

**విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలం తహశీల్దారుగా పి.జాహ్నవి నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌ని గొల్లపూడిలోని వారి కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ ఆధ్వర్యంలో వెలంపల్లి సాయి అవినీష్ మెమోరియల్ నాకౌట్ టి-10 క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్‌ను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, శ్రీ దుర్గ మల్లేశ్వర దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కట్టా సత్తయ్య, కేసరి కష్టారెడ్డి, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ పోలవరపు సత్తి, పక్కుర్తి రామకష్ణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన అరుణ్‌కుమార్

**నందిగామ :** వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి. కృష్ణ బాబు ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నందిగామకు మంజూరైన 100 పడకల ఆసుపత్రి సంబంధిత విషయాలను ప్రిన్సిపల్ సెక్రటరీ కష్ణ బాబు తో చర్చించారు. ఈ సందర్భంగా నందిగామకు 100 పడకల ఆసుపత్రి మంజూరైన సందర్భంగా దాని సంబంధిత పలు అంశాలను ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అయిన కష్ణ బాబుతో పలు అంశాలపై చర్చించారు

## ఇసుక పంపిణీపై ఫిర్యాదు

**గంపలగూడెం :** మండలంలోని అన్ని వర్గాలకు అందాల్సిన ఇసుకను కత్రిమ కొరత సష్టించి కొందరు నాయకులు ఇబ్బంది పెడుతున్నట్లు పెనుగోలను గ్రామ శివారు చల్లగుండ్ల వారి పాలెం గ్రామానికి చెందిన ఆర్టి ఏజెంట్ అట్లూరి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. గురువారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధికి వివరించారు.

## ఘనంగా ఎస్‌వి సారథిరావు వర్ధంతి

**ప్రజాశక్తి-మైలవరం**

ఉమ్మడి కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా పనిచేసిన ఎస్వి సారథిరావు 10వ వర్ధంతిని గురువారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు



నివాళులర్పిస్తున్న నాయకులు

లర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు. సూర్యనారాయణ మాట్లాడుతూ నేటి నేటి తరం యువత సారధి రావు ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ భూపోరాట, రైతాంగ పోరాటాల్లో ఆయనకీలక పాత్ర పోషించారన్నారు. మైలవరం ప్రాంతంలో సిపిఎం నాయకులుగా ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, రావూరి రమేష్, వజ్రాల. వెంకటరెడ్డి, సిహెచ్. సుధాకర్, షేక్ అల్లా బక్ష్, ఎస్వీ.మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్లలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

**. ప్రజాశక్తి-కంచికచర్ల**

వైసిపి పాలనలో ప్రజా సమస్యలు లేవనెత్తిన వారిని అణిచివేసేందుకు చూస్తున్నారని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆరోపించారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె స్థానిక 1 వ వార్డులో ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని టిడిపి కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాలనుకోవడం వారి అవివేకమన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇంటి పన్ను, నీటి పన్ను,ఆస్తి పన్ను ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేస్తున్న చెత్త ప్రభుత్వమని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

**ప్రజాశక్తి-వత్సవాయి**

వత్సవాయి మండలంలో వైరస్ సోకి నష్టపోయిన మిర్చి రైతులకు రావాల్సిన పంటల బీమా పరిహారం వెంటనే చెల్లించాలని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ 2021-2022 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంటల భీమా పరిహారం వత్సవాయి మండలంలో మాచినేనిపాలెం, తాళ్లూరు గ్రామాల్లో 314 మంది మిర్చి రైతులకు నేటి వరకు రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే మిర్చి రైతులకు రావలసిన బీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామావత్ నాగులమీరా, ధారావత్ రఘు ,గుగులోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఆర్ ప్రతిభ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి -తిరువూరు**

మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 8వ తేదీన లహరి యూత్ ఫెస్టివల్ నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రాంలో పాల్గొన్న తిరువూరు ఎస్-ఎల్ఆర్ ప్రతిభ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎలక్షన్, క్విజ్, పెయింటింగ్, డాన్స్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు మొదటి, రెండో బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎల్ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా తమ విద్యార్థులు బహుమతులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## ఎదురుమొండి బ్రిడ్జికి శంకుస్థాపన ఎప్పుడు ? : జనసేన

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

నాగాయలంక మండలంలోని ఎదురుమొండి దీవులకు వెళ్లేందుకు వంతెన నిర్మాణానికి ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో వెల్లడించాలని అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అవనిగడ్డలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎదురుమొండిదీవులపై వంతెన నిర్మాణానికి కృషిచేస్తున్నామని స్థానిక శాసనసభ్యులు 2020 జూన్ నెల నుండి చెబుతూ వస్తున్నారని పేర్కొన్నారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. జనసేన మండల ఉపాధ్యక్షులు తుంగల నరేష్, బొప్పన పథ్వీ, కోసూరి అవినాష్, అప్పికట్ల శ్రీభాస్కర్, దాసినేని శివ, వార్డ్ మెంబర్ కమ్మిలి సాయి భార్గవ, రోహిత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

అవనిగడ్డలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని బాలురు, బాలికల సైకిల్ స్టాండ్‌లోపల పెరిగిన ముళ్ళపొదలు, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు. కళాశాలలోని ప్రాంగణాన్ని కూడా పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అన్నపరెడ్డి శ్రీనివాసరావు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వసాయ శాఖ అధికారులు తక్షణమే సిఫార్సు చేయాలని, తద్వారా మినుము పంటను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

## కోనేరు అభివృద్ధికి ఎంఎల్ఏ శంకుస్థాపన

**ప్రజాశక్తి-మోపిదేవి :** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి యాత్రికులు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో విస్తతంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. మోపిదేవిలో దేవస్థానం ఎదుట ఉన్న స్వామివారి కోనేరు రూ.కోటిన్నరతో అభివృద్ధికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కేంద్ర ప్రభుత్వ సీజీఎఫ్ నిధులు రూ.కోటి, దేవస్థానం మ్యాచింగ్ గ్రాంట్ రూ.50 లక్షలతో పనులు చేపట్టినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్ సూర్య చక్రధరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణీ

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

పేదలకు తోచిన విధంగా సాయం చేయడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు, సంఘ సేవకురాలు నర్రా సుధారాణి అన్నారు. ఆమె చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్థానికి ఎస్సీకాలనీలో పేదలు, వృద్ధులకు దుస్తులు, వంట సామాన్లు, ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఉయ్యూరు పరిసర గ్రామాల్లో పేదలకు పలు రూపాల్లో సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి సుష్మ, అన్నే రాణి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు వాణి తదితరులు పాల్గొని సేవలందించారు.

## ఘనంగా నోబుల్ ఛారిటీ దినోత్సవం

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

నోబుల్ కళాశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు రాబర్ట్ టల్లింటన్ నోబుల్ 25వ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక నోబుల్ కళాశాలలో స్త్రీ సాధికారిత విభాగం ఆధ్వర్యంలో నోబుల్ ఛారిటీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కృష్ణా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జె ఎర్నెస్ట్ మాట్లాడారు. సాధికారిత విభాగం కన్వీనర్ మండలా శ్రీవాణి, కో కన్వీనర్ డా. శాంతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో షాలిని, రోహిణి, పద్మిని, కమల కుమారి, శాంతా రాణి, బ్యూలా, జోత్స కీర్తి గ్లాడిస్ రోజా, ప్రశాంతి పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ తమ పనిని సులభతరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాషా అధికారులకు సూచించారు. అమరావతి



మాట్లాడుతున్న కలెక్టర్

సచివాలయం నుంచి గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కె. ఎస్. జవహర్ రెడ్డి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. శిశు, మహిళా ఆరోగ్యం, పాఠశాల విద్య, స్పందన, గ్రామ,వార్డు సచివాలయాలు, గడప గడపకు మన ప్రభుత్వం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు వంటి అంశాలపై ఆయన జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఆయా అంశాల పై జిల్లా పురోగతిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు.డిఎంఅండ్ హెచ్ జి.గీతాబాయి, డిఎల్డీఓ సుబ్బారావు, సీపీఓ వై. శ్రీలత, డిఇఓ తహేరా సుల్తానా, డిఆర్ డిఎ పీడీ ప్రసాద్, ఐసీడీఎస్ పీడీ సువర్ణ, సమగ్ర శిక్షా ఏపీసీ డా.ఏ. శేఖర్, కలెక్టరేట్ తహసీల్దార్ ఎం. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు వైద్యసేవలందించాలి : గీతాబాయి

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్**

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం డిఎంహెచ్ఓ గీతాబాయి తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రతినెలా 9, 10 తేదీల్లో ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో గర్భిణీ స్త్రీలకు అన్ని పరీక్షలు చేసి వైద్య సేవలందించాల్సిందిగా ఆదేశించారు. హిమోగ్లోబిన్, బ్లడ్, షుగర్, బ్లడ్ గ్రూపింగ్, హెచ్ఐవి, బ్లీడింగ్ టైం, క్లాటింగ్ టైం, యూరిన్ ,ఆల్బుమిన్ షుగర్, ఆర్ సి హెచ్ టైపింగ్ వంటి పరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్ సి హెచ్ పోర్టల్, ఎంసీపీ కార్డులను అప్డేట్ చేయాల్సిందిగా ఆదేశించారు. గర్భవతుల్లో ప్రమాదకరమైన వారిని గుర్తించి వారికి తగిన వైద్య సలహాలు,సేవలతో పాటు ఉచిత మందులు, రక్తహీనత నివారణ చర్యలు, పోషకాహార సేవలు అందించాల్సిందిగా ఆదేశించారు. అర్హులైన వారికి తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతులైన పి పి ఐ యు సి డి, అంతర వంటి సేవల గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : పేర్ని

**మచిలీపట్నం రూరల్ :** బందరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీని గురువారం రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీకి అవసరమైన మౌలిక



లబ్ధిదారులతో మాట్లాడుతున్న పేర్ని నాని

సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. కాలనీకి వెళ్లేందుకు ప్రధాన రహదారి పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని ఇప్పటికే గృహాలు నిర్మించుకున్న పలు కుటుంబాలకు రోజు విడిచి రోజు తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ సిబ్బందికి సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కాలనీకి విద్యుత్ సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని చెప్పారు. డ్వామా పీడీ, హౌసింగ్ ఇంచార్జ్ పీడీ జి వి సూర్యనారాయణ, ఎంపిడివో బాల కష్ణారావు, పంచాయితీ డి ఈ తోట లక్ష్మీ నారాయణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాగరాజు, పంచాయతీ సెక్రటరీ నరసింహారావు, పోతేపల్లి మాజీ ఎంపీటీసీ పిప్పళ్ళ నాగబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పూర్తిచేయాలన్నారు. లబ్ధిదారులను ఆ దిశగా అధికార యంత్రాంగం నుంచి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నాగిరెడ్డి, హౌసింగ్ ఎఇ మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శులు డి సి హెచ్ శ్రీనివాస్, సిహెచ్ ఆంజనేయులు, సాంబశివరావు, నరేష్, సాగర్ రాణి, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కానిస్టేబుళ్ల నియామకాలు: ఎస్‌పి

**మచిలీపట్నం అర్బన్ :** పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ నియామకాలు పారదర్శకంగా జరుగుతాయని జిల్లా ఎస్పీ పి.జాషువా తెలిపారు. పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. రికమండేషన్, లంచాలతో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా అంటే అభ్యర్థులు వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. రాత పరీక్షల సిలబస్ అనుగుణంగా చదివి, దేహదారుఢ్య పరీక్షలకు తగురీతిన ప్రాక్టీస్ చేసి మంచి మార్కులతో ఉద్యోగం సాధించాలన్నారు. ఎవరైనా ప్రలోభాలకు ప్రయత్నం చేస్తే తక్షణమే పోలీసుల దష్టికి తీసుకురావాలని కోరారు. సదరు మోసగాళ్ళపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉగాదికి గృహ ప్రవేశాలు జరగాలి : ఎంపిడిఒ

**పెదపారుపూడి :**

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని ఉగాది పండుగ నాటికి గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి కోరారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తహశీల్దార్ వి.నాగభూషణం మాట్లాడుతూ ఉగాది పండుగ నాటికి లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను

## వంశీ ఆర్థిక సాయం

**గన్నవరం :** రంగన్నగూడెం గ్రామస్తులైన తలారి వినయ్ రత్నం, నత్తా మనోహరరాజు, ఇలపర్తి రాజు, మెడబలిని రాజులు ఆటో బోల్తా పడి గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఒక్కొక్కరికి రూ.5000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఎంపీపీ ఎర్రగొర్ల నగేష్ గారు బాపులపాడు మండలం వైయస్సార్ పార్టీ సెక్రెటరీ అవిర్నేని శేషగిరిరావు, రంగన్నగూడెం వైసిపి అధ్యక్షులు తలారి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

**ప్రజాశక్తి, గుడ్లవల్లేరు** లలిత కుమారి జయంతిని పురస్కరించుకుని స్థానిక లయన్స్ సేవా భవనంలో గురువారం 60 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఫణి గోపాల్, పరంధామయ్య, జంగం మోహన్‌రావు, వెంకట్రావు, చిట్టిబాబు సిహెచ్ రాజా దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఆర్‌ఎఫ్ కేంద్రాన్ని పరిశీలించిన డిఐజి

**ప్రజాశక్తి-గన్నవరం**

గన్నవరం మండలం కొండపావులూరులో కొత్తగా నిర్మించిన 10వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ కేంద్రాన్ని గురువారం జాతీయ విపత్తుల డిఐజి మనోజ్ కుమార్ సందర్శించారు. వార్షిక తనిఖీ సందర్శనంలో భాగంగా కార్టర్ గార్డ్ వద్ద గార్డ్‌ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణ కేంద్రం, పరిపాలన విభాగం సిబ్బంది వసతి గృహాలు, స్టోర్స్, మై పార్క్ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం అధికారులందరితో



మాట్లాడుతున్న మనోజ్‌కుమార్

సమావేశం నిర్వహించి కార్యచరణ, పరిపాలనా అంశాలపై చర్చించారు. సైనిక్ సమ్మేళన్‌లో జవాన్లతో మాట్లాడారు. వారి ఫిర్యాదులను పరిష్కరించారు. క్యాంపస్‌లో ఎత్తైన బిల్డింగ్ రోఫ్ రిస్క్యూ శిక్షణను కూడా ఆయన సందర్శించారు. జవాన్ల సామర్థ్యాన్ని పెంచే సూచనలతో ముందుకు రావాలని ఆయన దళాలను ప్రోత్స హించారు. భోజనశాలలో జవాన్లతో కలిసి భోజనం చేశారు. ఎన్ ఆర్ ఎఫ్ డిఐజి మనోజ్ కుమార్ తన పర్యటనలో భాగంగా మీడియా సిబ్బంది తో మాట్లాడుతూ ఎన్‌డిఆర్‌ఎఫ్ భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు. రాబోయే రోజులలో ఈ ఫోర్స్ అద్భుతమైన సేవలు చేయాలన్నారు. క్యాంపస్ లో పరిశుభ్రమైన, పచ్చటి వాతావరణానికి గుర్తుగా ఒక మొక్కను నాటారు.

## టిడిపి ఆధ్వర్యంలో మట్టి అక్రమ తవ్వకాల పరిశీలన

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

మండల పరిధిలోని పాతఎడ్లలంక గ్రామ సమీపంలో అక్రమ మట్టి తవ్వకాలను టిడిపి నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మట్టి తవ్వకాల్లో భాగస్వాములైనందున అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దళితులకు



పరిశీలిస్తున్న నాయకులు

ఇచ్చిన భూముల్లో ఆరడుగుల లోతులో మట్టితోవ్వి తరలిస్తున్నారన్నారు. దళితుల జీవనోపాధికి ఇచ్చిన సొసైటీ భూముల్లో తవ్వకాలకు అనుమతి ఇచ్చారో తెలియజేయాల్సిన బాధ్యత అవనిగడ్డ రెవెన్యూ అధికారులకు ఉందని గుర్తుచేశారు. అవనిగడ్డకు రెండు కిలోమీటర్ల దూరంలోని పాత ఎడ్లలంక గ్రామంలో దాదాపుగా ప్రతిరోజూ రెండు పొక్లెయిన్లు, 30 ట్రాక్టర్లతో మట్టి తరలించి ఇటుకల బట్టీలకు అమ్ముకుంటున్నారన్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ రూ.1500 చొప్పున అమ్ముతున్నారన్నారు. దాదాపుగా 20 రోజుల నుండి ఈ అక్రమ మట్టి తందా సాగుతోందన్నారు. దళితులకు ఇచ్చిన సొసైటీ భూముల్లో అక్రమ మట్టి దందా సాగిస్తున్నది ఎమ్మెల్యే బంధువులేనని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే రాఘవ, దాసినేని శ్రీనివాసరావు, షేక్ బాబావలి, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ చల్లపల్లిలో భాగస్వాములు కావాలి

**చల్లపల్లి :** గ్రామ పరిశుభ్రతకు నిర్వహిస్తున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి కోరారు. . ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయినపుడే స్వచ్ఛ చల్లపల్లి సాధ్యమవుతుందన్నారు. గురువారం స్వచ్ఛ సుందర చల్లపల్లి పారిశుధ్య సేవాయజ్ఞం 2,676వ రోజుకు చేరుకుంది. డాక్టర్ డీఆర్కే ప్రసాద్, డాక్టర్ తరిగోపుల పద్మావతి, సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, స్వచ్ఛ కార్యకర్తలు పెద్దకళ్లేపల్లిలోని వైన్ షాపుల వద్ద మందుబాబులు తాగి పారేసి, గుట్టలుగా పేరుకుపోయిన డిస్పోజబుల్ గ్లాసులు, మందు బాటిళ్ళను ఏరివేసి డంపింగ్ యార్డుకు తరలించారు.



















# విద్యార్థుల కేరింతలు... మహిళల ఉత్సాహం



- ఓవరాల్ ఛాంపియన్‌గా సిద్ధార్థ లా కళాశాల
- ఆకట్టుకున్న బెస్ట్ ఫ్రం వేస్ట్
- ముగిసిన మహిళా ఫెస్ట్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నగరంలోని సిద్దార్ద ఆడిటోరియంలో జరుగుతున్న మహిళా ఫెస్ట్ కార్యక్రమం విద్యార్థుల కేరింతలు... మహిళల ఉత్సాహంతో సందడిగా ముగిసింది. రెండు రోజల పాటు జరిగిన ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, మహిళలు వివిధ అంశాలలో పాల్గొంటూ ఉత్సాహంగా గడిపారు. గురువారం జరిగిన పాశ్చాత్య నృత్యం పోటీల్లో కళాశాల విద్యార్థులు చక్కటి నృత్యాలతో అలరించారు. సమాజంలో జరుగుతున్న అంశాలను ఎత్తి చూపుతూ విద్యార్థినులచే ప్రదర్శించిన లఘునాటికలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ' బెస్ట్ ఫ్రం వేస్ట్ ' ఈవెంట్‌లో పాత వస్తువులు, పారవేసే వస్తువులతో చక్కని ఆకృతులతో తయారుచేసిన ప్రదర్శన ప్రత్యేక హైలెట్‌గా నిలిచింది. వేస్ట్ మెటీరియల్‌తో అందమైన వస్తువులను తయారుచేసి ఇంటిలో అలంకరించుకునే విధంగా తయారుచేసిన విధానం విద్యార్థుల్లో సృజనాత్మకతను తట్టిలేపింది. అలాగే వివిధ పండ్లు, కూరగాయలతో నిర్వహించిన ఫ్రూట్ కార్వింగ్‌లో కళాశాల విద్యార్థినులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు ఎస్‌బిఐ డిజిఎం రంగరాజన్ యూనియన్ బ్యాంక్ ఆర్‌ఎం రజనీకాంతరావు పలువురు ప్రముఖులు పాల్గొని బహుమతులను అందచేశారు.

**ఓవరాల్ ఛాంపియన్ సిద్దార్ద లా కళాశాల...**

మహిళా ఫెస్ట్ - 2023 ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా సిద్దార్ద లా కళాశాల విద్యార్థినులు నిలిచారు. అన్ని విభాగాలలో పాల్గొని పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరచారు.



ఈసందర్భంగా విజేతల వివరాలను పరిశీలిస్తే క్లాసికల్ డ్యాన్స్‌లో మృణాళిని గ్రూప్ ( కెవిఎస్ఆర్ సిద్ధార్థ కళాశాల ), ఎస్.జ్యోత్స్న గ్రూప్ ( సిద్దార్ద లా కళాశాల ), మాలిని అండ్ గ్రూప్ ( కెజిఆర్ డిగ్రీ కళాశాల ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. జానపద గీతాలాపనలో శ్రావణి గ్రూప్ ( నలంద డిగ్రీ కళాశాల ), సి.హెచ్. సాయి దుర్గ గ్రూప్ ( సిద్దార్ద లా కళాశాల ), చాందిని గ్రూప్ ( అరుణ కుమారి ఎడ్యుకేషన్ సంస్థ ) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించాయి. ఏకపాత్రాభినయంలో విద్యార్థుల విభాగంలో ఆర్. అఖిల , నాగవల్లి, ( సిద్ధార్థ మహిళా కళాశాల ), రంగ గోపిక ( సిద్దార్థ లా కళాశాల ) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. అభ్యుదయ దేశభక్తి గీతాలలో విజయశాంతి, సాయి సుష్మిత, దివ్య శ్రీ వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. బెస్ట్ ఫ్రం వేస్ట్‌లో ఎస్.కె. షాహీరున్నీసా , డి.లీలా లిఖిత, వి.మౌనిక మొదటి మూడు స్థానాలు సాధించారు. వెజిటబుల్ ఫ్రూట్ కార్వింగ్‌లో సంపద ( సిద్దార్ద లా కళాశాల ), పి.అఫ్రీన్ ( నలంద కళాశాల ), కె.వసుధ ( లయోలా కళాశాల ) మొదటి మూడు స్థానాలు సాధించారు. వ్యాసరచన తెలుగులో విజయలక్ష్మి ( సిద్దార్ద లా కళాశాల ), వి.శ్రీ మైనిక ( విట్ కళాశాల ), అనూషా ( లా కళాశాల ) మొదటి మూడు స్థానాలు సాధిలంచారు. వ్యాసరచన ఇంగ్లీసు విభాగంలో విజయదుర్గ ( సిద్దార్ద లా కళాశాల ), పుష్పాల మోహన సాయి ( విట్ కళాశాల ), కె.శ్రీ శ్రావణి ( సిద్ధార్థ కళాశాల ) మొదటి మూడు స్థానాలు సాధించారు.




















ప్రజాశక్తి
జిల్లా వార్తలు
5
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023

# ఘనంగా పుస్తక మహోత్సవం ప్రారంభం


తిలకిస్తున్న గవర్నర్ బిశ్వభూషన్


మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ


మాట్లాడుతున్న బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి లక్ష్మయ్య


బహుమతులందిస్తున్న ప్రజాశక్తి సిజిఎం వై.అచ్యుతరావు, చిత్రంలో శ్రీనివాస్ తదితరులు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ) :** విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో గురువారం పుస్తక మహోత్సవ్ ప్రారంభమైంది. పుస్తక ప్రియులు ఎప్పుడు పుస్తక ప్రదర్శన ప్రారంభమవుతుందా అని ఎదురుచూశారు. ప్రతి ఏడాది జనవరిలో జరిగే ఈ పుస్తక మహోత్సవం ఈసారి ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. అంతేగాక పుస్తక ప్రదర్శన ప్రతి ఏటా జరిగే ప్రాంగణంలో కాకుండా ఈసారి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేశారు. సుమారు 120 ప్రచురణ సంస్థలు 250కిపైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. గురువారం సాయంత్రం రాష్ట్ర గవర్నర్ భిశ్వభూషణ్ హరిచందన్ ఈ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, తెలుగు అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీ పార్వతి, అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

**మధురాంతకం రాజారాం కథల పుస్తకాల ఆవిష్కరణ**

పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సాహిత్య కార్యక్రమాల్లో భాగంగా మధురాంతకం రాజారాం కథల పుస్తకాల సంపుటి ఆవిష్కరణ జరిగింది. ఈ పుస్తకాన్ని సిసిఎల్ఎ కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చక్కని కథలు అందించడంలో, అందరికీ అర్థమయ్యే రీతిలో మధురాంతరం రాజారాం కథలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో పద్మభూషన్ అవార్డు గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత మధురాంతకం నరేంద్ర, పుస్తక మహోత్సవ్ నిర్వాహకులు విజయకుమార్ పాల్గొన్నారు.

**చిన్నారులకు పోటీలు**

పుస్తక మహోత్సవ్‌లోని ప్రతిభా వేదికపై చిన్నారులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పుస్తక మహోత్సవం జరిగే అన్ని రోజూలు ప్రతిభా వేదికపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగా గురువారం పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజరు వై.అచ్యుతరావు సర్టిఫికెట్లను అందచేశారు. ఈకార్యక్రమంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య, రామరాజు తదితరులు పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన పలు సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయబాబు, లక్ష్మీపార్వతి

**నేటి కార్యక్రమాలు**

పుస్తక మహెూత్సవంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రముఖ స్త్రీవాద రచయిత్రి వోల్గాతో ముఖా ముఖి కార్యక్రమం ఉంటుంది. అలాగే సాయంత్రం 6 గంటలకు ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తకాల ఆవిష్కరణ జరుగుతాయి.









మధురాంతకం కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇంతియాజ్









జెవివి సైన్స్ విజ్ఞాన ప్రదర్శన

# వైభవంగా గుణదల మాత ఊరేగింపు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** మూడు రోజులపాటు జరిగే గుణదల మేరీమాత ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు యాత్రికులు ఉత్సవాలకు తరలివచ్చారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా ఉత్సవ నిర్వాహకులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. తొలుత ఉత్సవాలను విజయవాడ పీఠాధిపతులు బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుణదల మాత ఆలయ వద్ద నుండి మేరీమాత విగ్రహం వరకు యాత్రికులు పెద్ద సంఖ్యలో వెళ్లడం కనిపించింది. అలాగే కొండ శిఖరాగ్రాన ఉన్న క్రీస్తు శిలువను దర్శించుకునేందుకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దారి పొడవునా మంచినీరు ఏర్పాటుచేయడంతో పాటు యాత్రికులకు సౌకర్యాలు కల్పించినట్లు పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు తెలిపారు.

**గుణదల మాత ఊరేగింపు :** గుణదత మాతగా పేరెన్నిగల మేరీమాత ఊరేగింపు గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ ఊరేగింపును బిషప్ తెలగతోటి రాజారావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రారంభించారు. వైసిపి విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

**సమిష్టి దివ్యబలి పూజ :** సాయంత్రం ప్రత్యేక ప్రార్థనల అనంతరం సమిష్టి దివ్య పూజాబలి కార్యక్రమం నిర్వహించారు. ఫాదర్ భాలస్వామి, ఫాదర్ పసల తోమస్, ఫాదర్ పోలిశెట్టి జయరాజు, ఫాదర్ తెనాలి తోమస్ తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. అనంతరం ప్రార్థనల్లో పాల్గొన్న వారికి సప్రసాదం అందజేశారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శలు, పాటల ఆలపన అలరించాయి. గుణదల విచారణ కౌన్సిల్ సభ్యులతో గాన కచేరి, కళాదర్శిని ఆధ్వర్యంలో జీవప్రధానం నృత్య రూపకం, గుడివాడకు చెందిన ముత్యాల నాగేశ్వరరావు నిర్వహణలో సిలువధారి నాటకం ఆకట్టుకున్నాయి.





















ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు, సిబ్బందితో ప్రిన్సిపల్ రాధారమణశ్రీ, వైస్ ప్రిన్సిపల్ పద్మ తదితరులు

## కుష్టువ్యాధిపై ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** జాతీయ స్పర్శ కుష్టువ్యాధి అవగాహనా పక్షోత్సవాల్లో భాగంగా కుష్టు వ్యాధిపై ఆరోగ్య విద్యా కార్యక్రమాన్ని విజయవాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లెప్రా సొసైటీ సౌజన్యంతో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నిర్మూలనా విభాగం సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి వి.రామాంజనేయులు, లెప్రసీ వ్యాధివ్యాప్తి, లక్షణాలు, చికిత్స నివారోణా మార్గాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విశదీకరించారు. అనంతరం లెప్రసా సొసైఈ ప్రాజెక్టు అసోసియేట్ ఎ.వి.బాషా నరాలు ఏవిధంగా దెబ్బతింటాయి, రియాక్షన్, అంగవైకల్యం రాకుండా ఏవిధంగా నిరోధించాలి అన్న అంశాలను వివరించారు. ఫిజియోథెరపిస్ట్ ఎం.సుబ్బారావు అంగవైకల్యాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని సరిదిద్దే శస్త్రచికిత్సలు, వ్యాయామాల గురించి తెలియజేశారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రాధారమణశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొనగా, వైస్ ప్రిన్సిపల్ బి.పద్మ వందన సమర్పణ చేశారు.

## పారదర్శకంగా భవన నిర్మాణాలకు అనుమతులు

**ముడా చైర్‌పర్సన్ బొర్రా దుర్గాభవానీ**

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి :** గ్రామ పంచాయతీల్లో సైతం భవన నిర్మాణాలకు పారదర్శకంగా అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ముడా) చైర్‌పర్సన్ బొర్రా దుర్గాభవానీ అన్నారు. భవన నిర్మాణాల ఆన్‌లైన్ అనుమతులపై ముడా పరిధిలోని 13 మండలాల్లోని గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇఒపిఆర్‌డిలకు మచిలీపట్నం ముడా కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు.

## శరవేగంగా అమృత్ సరోవర్ పనులు

- 64 పనులకు 34 పూర్తి, మిగిలినవి పురోగతిలో
- మార్చి నాటికి అన్ని పనులు పూర్తి : డ్వామా పీడీ సునీత

**ప్రజాశక్తి - విజయవాడ రూరల్ :** ఎన్టీఆర్ జిల్లాలో మిషన్ అమృత్ సరోవర్ పథకం కింద నీటిపారుదల, తాగునీటి చెరువుల పునరుద్ధరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. జిల్లా నీరు, నిర్వహణ సంస్థ (డ్వామా) ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కింద చెరువుల పూడికతీత, వాకింగ్ ట్రాక్‌లు, గట్లపై మొక్కలు నాటడానికి పేదలకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లాకు రూ.12.01 కోట్లతో 64 పనులు మంజూరవ్వగా, వీటిలో 7 నీటిపారుదల శాఖ పనులు కలిపి దాదాపు 34 పనులు పూర్తయ్యాయి. అలాగే మంజూరైన రూ.12.01 కోట్లలో ఇప్పటి వరకు రూ.10.34 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.12.01 కోట్లలో రూ.4.58 కోట్లు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ పనులకు, రూ.7.43 కోట్లను నీటిపారుదల శాఖ పనులకు కేటాయించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కింద రూ.4.58 కోట్లతో దాదాపు 57 పనులు చేపట్టగా, ఇప్పటివరకు 27 సాగునీటి, తాగునీటి చెరువుల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. అలాగే 25 పనులు పురోగతిలో ఉండగా, మిగిలిన 5 పనులు మంజూరయ్యాయి. వీటిని ప్రారంభించాల్సి ఉంది. చెరువు పునరుద్ధరణలో భాగంగా గురువారం విజయవాడ రూరల్ మండలం నున్నలో రూ.3.35 లక్షలతో చేపట్టిన చిలకలవాని కుంట పనులను ఎన్టీఆర్ జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జుజ్జవరపు సునీత సందర్శించారు. ఈసందర్భంగా ఆమె చెరువులో పనిచేస్తున్న ఉపాధి కార్మికులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోజుకు రూ.257 వేతనం పొందాలని సూచించారు. అనంతరం ఆమె మేట్లతో కలిసి కార్మికులు చేసిన పనుల కొలతలు తీశారు. ఈసందర్భంగా డ్వామా పీడీ సునీత మాట్లాడుతూ, ఈ ఏడాది మార్చిలోగా ప్రారంభించని పనులతోపాటు మిగిలిన మొత్తం 30 పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ చెరువు పునరుద్ధరణ పనుల ద్వారా పేదలు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కింద ఉపాధి పొందుతున్నారన్నారు. నున్నలోని చిలకలవారి కుంట గతంలో తాగునీటితోపాటు పశువులకు తాగునీటి కోసం వినియోగించేవారన్నారు. అయితే కొన్నాళ్లగా నిర్లక్ష్యానికి గురికావడంతో అమత్ పథకం కింద చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాకు అమత్ సరోవర్ పథకం కింద 239.80 ఎకరాల్లో చెరువుల పునరుద్ధరణ నిమిత్తం 64 పనులను మంజూరు చేసింది. ఇందులో ఇప్పటి వరకు 27 పనులు పూర్తయ్యాయని, 25 పురోగతిలో ఉన్నాయని ఆమె తెలిపారు. జిల్లాలో చెరువుల పునరుద్ధరణకు ఇప్పటివరకు దాదాపు రూ.2.91 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రతి జిల్లాలో కనీసం 75 అమత్ సరోవర్ (చెరువులు) పనులను నిర్మించడం లేదా అభివద్ధి చేయడం ఈ పథకం లక్ష్యమన్నారు. ప్రతి పనికి కనీసం ఒక ఎకరం ఉంటుందని, ఒక్కో సరోవర్‌కు దాదాపు 10 వేల క్యూబిక్ మీటర్ల నీరు నిల్వ చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు.



కుంట పనులను పరిశీలిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా డ్వామా పీడీ జె.సునీత

# కమ్యూనిస్టుల హయాంలో జనరంజక పాలన

- సిపిఎం మాజీ కార్పొరేటర్ కాజా ఆదిలక్ష్మి వర్ధంతి సభలో బాబూరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** విజయవాడ నగరపాలక సంస్థలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న వామపక్షాలు జన రంజిక పాలన అందించాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు అన్నారు. ఆనాడు పన్నులు పెంచకుండానే నగర పాలక సంస్థను అభివద్ధిపథంలో నడిపించామని గుర్తుచేశారు. నగరంలోని కస్తూరిబాయిపేటలో సిపిఎం మాజీ కార్పొరేటర్, మహిళా సంఘం నాయకురాలు కాజా ఆదిలక్ష్మి 23వ వర్ధంతి జరిగింది. ఆమె చిత్రపటానికి బాబూరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బాబూరావు మాట్లాడుతూ ప్రతిరోజూ ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజలకు చేరువుగా ఉంటూ ప్రజాసేవలో ముందున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని మున్సిపాలిటీలకు విజయవాడ నగరపాలక సంస్థ ఆనాడు ఆదర్శంగా ఉండేదన్నారు. కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు నగరానికి వన్నెతెచ్చారని గుర్తుచేశారు. నేటి పాలకులు అప్రతిష్ట మూట కట్టుకుంటున్నారని, నగర ప్రతిష్టను దిగజార్చారని విమర్శించారు. టిడిపి హయాంలో ప్రజా ప్రతినిధులు చేసిన అవినీతిని అరికడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రజాప్రతినిధులు కూడా అవినీతిలో పోటీపడుతున్నారని తెలిపారు. కౌన్సిల్ సమా వేశాలను ప్రహసనంగా మార్చారని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని, అభివద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని, ప్రజలకు అండగా నిలిచే కమ్యూనిస్టులకు బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం స్థానిక నాయకులు కె.గురుమూర్తి, పబ్బతి ప్రసాద్, గౌరీ వినోద్ కుమార్ పాల్గొన్నారు.



ఆదిలక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బాబూరావు, గురుమూర్తి, పబ్బతి ప్రసాద్, గౌరీ వినోద్



ఆహారం పంపిణీ చేస్తున్న బాబూరావు

## అదానీకి భూములు కట్టబెట్టొద్దని సిపిఎం నిరసన

**విస్సన్నపేట :** రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అదానీకి ఇస్తానన్న భూములను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం విసన్నపేట గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం విస్సన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ కుబేరుల్లో అదాని ఒకడని, అలాంటి వ్యక్తికి రాష్ట్రంలో 1600 ఎకరాలను కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించడం చాలా దుర్మార్గమని అన్నారు సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జానరత్నం మాట్లాడుతూ దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రజల సొమ్మును అదానీకి దోచిపెడుతున్నారని విమర్శించారు. రైతు సాగు చేసుకున్న భూములను కారుచౌకగా అదానీకి కట్టబెట్టడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గద్దల రామకష్ణ, నక్క చిట్టిబాబు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.




నిరసనలో నాగరాజు, జానరత్నం

### దస్తావేజులు పోయినవి

అనగా నేను Ch.Manikya Mary, D/o. Ch. Dominic Raju, D.No. 46-5-13, Near RCM Chruch, Gunadala, Vijayawada-520004. తెలియజేయునది ఏమనుగా మా తల్లి గారైన Ch.Rangamma గారి పేరు మీద ఉన్న రిజిష్టర్ దస్తావేజులు ది. 17-01-2009, డాక్యుమెంట్ నెంబరు: 85/2009, వట్లూరి సబ్ రిజిష్టర్ నందు రిజిష్టర్ అయిన పేపర్లు ది. 27-01-2023వ తేదీన గుణదల సెంటర్ నుంచి జిరాక్స్ తీసుకొని వచ్చుచుండగా దారిలో పోయినవి. కావున ఎవరికైనా దొరికినచో పై అడ్రస్ కు అందజేవలసినదిగా ప్రార్ధించుచున్నాను.

ఇట్లు
**Ch.Manikya Mary**

**In The Court of The Second Additional Senior Civil Judge at Vijayawada**
**I.P. No. 38/2020**

Between:
E.VenkateswaraRao - Petitioner
and
Nitya Srinivasa RavindraBabu - Respondants

To,
ప్రతివాది నెంబరు Nitya Ravindra Babu Father□s Name Not Known To the Petitioner, Hindu, aged about 52 years, Finance Business, Resident of Dr.No. 70-2-26/6, Patamata, Vijayawada-520010, Krishna Dist.

పై నెంబరు దావా ప్రొసిడింగ్‌లో 2వ ప్రతివాదికి పంపిన నోటీసులు అందకపోవటం వలన పైన తెలిపిన కోర్టు నందు 23-02-2023వ తేదీన ఉదయం గం.10.00 ని॥లకు ప్రత్యేక్షంగా గాని వాకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రోసిడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 23-02-2023
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

**ఎస్. నారాయణరావు**
**వాది తరపు అద్వకేటు**
**విజయవాడ. సెల్: 9703210996**

**In The Court of The Second Additional Senior Civil Judge at Vijayawada**
**IP 38/2020**

Between:
E. Venkateswara Rao - Petitioner
and
D.Malleswari and others - Respondents

To,
ప్రతివాది నెంబరు 1. Dasari Malleswari, Wife of Gabriel Hindu aged about 35 years, Ex-Corporator, Resident of Dr. No. 32-40-73/1A, Yaram Vari Street, Machavaram, Vijayawada-520004, Krishna District.

పై నెంబరు దావా ప్రొసిడింగ్‌లో 1వ ప్రతివాదికి పంపిన నోటీసులు అందకపోవటం వలన పైన తెలిపిన కోర్టు నందు 23-02-2023వ తేదీన ఉదయం గం.10.00 ని॥లకు ప్రత్యేక్షంగా గాని వాకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రోసిడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 23-02-2023
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

**ఎస్. నారాయణరావు**
**వాది తరపు అద్వకేటు**
**విజయవాడ. సెల్: 9703210996**

**In The Court of the Hon□ble Family Court Judge Cum 14th Addl. District Judge at Vijayawada**
**F.C.O.P. No. 1233 of 2021**

Between:
Singampalli Devi - Petitioner
And
Singampalli Durga Prasad - Respondent

To,
Singampalli Durga Prasad, S/o. S.Raju, 4th Line, Gandhi Nagar, Rajahmundry, Present Residing- D.No. 10-4-82, Brahmin Street, Mallikarjunapet, Vijayawada-1.

పై నెంబరు ఓ.పి.ను పిటిషనర్, రెస్పాన్‌డెంట్ నుండి వివాహాం రద్దు పరుచుటకు కోరతూ దాఖలు చేయగా అందు నిమిత్తం ఎన్ని పర్యాయములు మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు ఓ.పి ది: 09-03-2023న తేదీకి వాయిదా అయి వున్నది. కనుక ఆ రోజు ఉదయం. 10.30.ని॥లకు పై నెంబరు గల కోర్టులో హాజరు కాబడి మీ ఆక్షేపణలు తెలుపవలసినది లేనిచో మీ పరోక్షమునందు శ్రీకోర్టు వారు తీర్మానించగలరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(By Order)

**R.SrinivasaRao,**
**Advocate,**
**N.V.Street, Kothapet,**
**Vijayawada-520001. Cell: 9397811733**

**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**OS.NO. 409/2018 IN / NO 27/2022**

Between:
Pothineni Venkata Rao, S/o. Kotaiah, R/o. D.No. 75-9-18/1, Dasanjaneya Street, Bank Center, Bhavanipuram, Vijayawada - DHR
AND
Betham Jyothi W/o. Suresh, D.No. 6-1/19-6/2A, Peddiraju Street, Frizerpet. Vijayawada. 520003 - JDR

పై నెంబరు ఇపి JDR పై ఇపి షెడ్యూలు దాఖలా JDR తాలూకా జప్తు కాబడిన డోర్ నెం. 4-3-4, స్వరంగం రోడ్డు, విజయవాడ-1. స్థిరాస్తి వేలం వేయు విషయంలో JDR యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తము పై కోర్టు వారి ఎదుట ది.13-02-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు స్వయంగా లేక న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తిర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

విజయవాడ
5-2-2023

ఇట్లు
**శ్రీధారా సత్యనారాయణ**
**డిక్రీహోల్డరు తరపు న్యాయవాది**
**గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ.**

<u>ప్రకటన</u>

**మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ప॥గో॥జిల్లా**
**M.V.O.P.No. 73/2019**

*బిట్వీన్:*
పెరుమళ్ళ దుర్గ ...పిటీషనరు
అండ్
బాబులాల్ తాకుర్ @ బాబులాల్ టాక్రి & Others ...రెస్పొండెంట్లు

*టు: ఆర్-1:* బాబులాల్ తాకుర్ @ బాబు లాల్ టాక్రి, తండ్రి: అష్ రాఫి తాకుర్, వయస్సు 46 సం॥లు, R/o. రాహగోర గ్రామం, పార్‌స్తుధి తాలూక, జమీషద్‌పూర్, జార్ఖండ్, డ్రైవర్ ఆఫ్ లారీ నెం. AP 16 TD 0379

*ఆర్-2:* గుండపనేని రామ మోహనరావు, తండ్రి: నాగభూషణం, R/o. 59ఎ-21/3-3ఎ, విజయ నగర్ కాలనీ, పటమట, విజయవాడ-520010. ఓనర్ ఆఫ్ లారీ నెం. AP 16 TD 0379

మీరు పై తెలిపిన ఎం.వి.ఓ.పి.నెం. 73/2019లో పై తెలిపిన 1, 2వ ప్రతివాదులు అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తరవు ప్రకారం మీరు **ఫిబ్రవరి నెల 24వ తేదీ 2023వ సం॥రం ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

***వాయిదా తేదీ: 24-02-2023***

**నిమ్మల వీరవెంకట సత్యనారాయణ**
సెల్: 98482 13165
**నిమ్మల నవీన్**
సెల్: 89781 22722
అడ్వకేట్స్, భీమవరం.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు

## దాతల సహకారం అభినందనీయం : జెడ్పీటీసీ

**ప్రజాశక్తి-పమిడిముక్కల**

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వంతోపాటుగా దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేసుగు వెంకటరమణ కుమారి అన్నారు. పమిడిముక్కల మండలంలోని పమిడిముక్కల, మేడూరు పాఠశాలలను గురువారం ఆమె సందర్శించారు. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కూచిభట్ల శ్రీ లాస్య పుట్టినరోజు సందర్భంగా వేలాది రూపాయిలు విలువ చేసే వంట సామాగ్రిని పాఠశాలకు అందజేశారు. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు ఇటీవల సస్పెన్షన్‌కు గురయ్యాడు. మరో ఉపాధ్యాయుడిని నియమించాలని తోటి ఉపాధ్యాయులు జెడ్పీటీసీని కోరగా ఆమె డిఇఒ తాహేరా సుల్తానాతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాతూరి చంద్రపాల్, మారపాక మహేశ్వరరావు, ఎంపిటిసి గుడివిందపల్లి వంశీ, బొల్లా రాంబాబు, శివరామకృష్ణ, మన్నె కిషోర్, పెనుమత్స రమేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీగణపతి హోమం

**గుడివాడ :** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్థిని



పురస్కరించుకొని గురువారం లక్ష్మీ గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 71మంది దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థానం ఇఓ విడిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీరమ్మ తిరునాళ్లకు యాత్రికుల రద్దీ

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

వీరమ్మ తల్లి తిరునాళ్ళకు యాత్రికుల రద్దీ పెరిగింది. మరో ఐదురోజుల్లో తిరునాళ్ల ముగియ నుండగా అమ్మవారిని మొక్కుబడులు తీర్చుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. గురువారం వేకువజామునుంచి భక్తులు తరలివచ్చి పాల పొంగళ్లతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పొడవాటి క్యూల్లో నిలబడి అమ్మవారిని దర్శించుకున్నారు. అత్యంత ప్రధానమైన అమ్మవారి శిడిబండి శుక్రవారం వైభవంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ ఏర్పాట్లుసింది. పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీ బీ రాజేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు.ఆయన వెంట నెరుసు బాలకృష్ణ, రాజులపాటి ఫణి, చలపాటి శ్రీను తదితరులు ఉన్నారు.



పూజల్లో పాల్గొన్న వైవిబి రాజేంద్రప్రసాద్

# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## వైసిపి అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకురాలు శ్రీలక్ష్మి

**ప్రజాశక్తి-ఘంటసాల**

2024లో జరగబోయే ఎన్నికల్లో వైసిపి ఘన విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అవనిగడ్డ నియోజకవర్గ వైసీపీ



సమావేశంలో మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు, పక్కన పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. గురువారం ఘంటసాలలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ గడిచిన మూడున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రతి ఇంటికి తెలియజేసి ప్రజా మద్దతు ప్రభుత్వానికి కోరాలన్నారు. రాబోయేది ఎన్నికల కాలమైనందున, ప్రధాన భూమిక పోషించాల్సిన ఆవశ్యకత సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులపై ఉందన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా సిఎం వైఎస్ జగన్ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. వైసీపీ అందజేసిన కిట్లను కన్వీనర్లకు అందజేశారు. సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్రబాబు, మాదెం నాగరాజు, ఎంపీటీసీలు దిరిశం వెంకటలక్ష్మి, కొల్లూరి విజయ, కొలుసు రూస్సీ లక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభించాలని టిడిపి ధర్నా

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు**

తోట్లవల్లూరు నుండి ఉయ్యూరు వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నందున ప్రయాణీకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ టిడిపి ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలని తోట్లవల్లూరు మండల టిడిపి ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. తోట్ల వల్లూరు మండల ఇసుక ర్యాంపులు నుండి రూ.1000 కోట్ల ఇసుక దోపిడీకి గురైందన్నారు. అయినా వైసీపీ ప్రభుత్వం కనీసం తోట్లవల్లూరు, ఉయ్యూరు ఆర్ అండ్ బి రోడ్డును కూడా పట్టించుకో పోవడం దారుణమని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా విమర్శించారు. తోట్లవల్లూరు, ఉయ్యూరు ఆర్ అండ్ బి రోడ్డును నాలుగు నెలల క్రితం ప్రారంభించిన గుత్తేదారు, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల మధ్యలోనే రోడ్డును ఆపేశారన్నారు. టిడిపి మండల అధ్యక్షులు వీరపనేని శివరామ్ మాట్లాడుతూ తక్షణమే పెండింగ్‌లోని రోడ్డు పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, బిసి



నిరసనలో పాల్గొన్న వర్ల కుమార్‌రాజా తదితరులు

విభాగం జిల్లా ఉపాధ్యక్షులు పిట్టు వెంకటేశ్వరావు, నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు వీరంకి పరుశురాం, మండల తెలుగుదేశం నాయకులు నక్కలపూడి మురళి, వల్లూరు రాంబాబు,తోట సాయి, గొరిపర్తి శ్రీనివాసరావు, ఈడ్పుగంటి సుధాకర్, దొక్కు శివశంకర్, ఎండి దౌల, వల్లూరు కుమార్, వల్లూరు సుదర్శన్, ఈడే వాసు, ఉప్పులూరి గోపాలకృష్ణ, రామకృష్ణారెడ్డి, పండు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోటిరెడ్డి, వీరంకి నాగార్జున, వీరంకి కృష్ణ, దేవరపల్లి అనిల్ గొరిపర్తి సాయి తదితరులు పాల్గొన్నారు.

# మొవ్వ ఎపిఎంపై సస్పెన్షన్ వేటు

**ప్రజాశక్తి-మొవ్వ**

వెలుగు కార్యాలయంలో మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ, రుణాల మంజూరు విషయంలో అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదుపై ఎపిఎం కె.సుబ్బారావును విధుల నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మొవ్వ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అకౌంటెంట్ జె.సునీతపై ఎపిఎం కె.సుబ్బారావు వేధింపులకు పాల్పడిన వైనం తీవ్ర చర్చనీయాంశమైంది. ఎపిఎం వేధింపుల పర్వంపై మహిళా సమాఖ్య సభ్యులు, విఒఎలు, సిసిలు, అకౌంటెంట్ ఈ నెల మూడో తేదీన మచిలీపట్నంలోని డిఆర్‌డిఏ పిడి కార్యాలయం వద్ద ఆందోళన చేసి ఎపిఎంపై ఫిర్యాదు చేశారు. వేధింపుల ఉదంతంపై స్త్రీ నిధి ఎజిఎం జి.వి.శ్యామలాదేవి, డిఆర్‌డిఎ ఎపిఓ టి.ఆంజనేయులు అందించిన విచారణ నివేదిక మేరకు పెండింగ్ విచారణ క్రింద ఎపిఎం సుబ్బారావును విధుల నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు ఇచ్చారు. సెర్ప్ హెచ్‌ఆర్ నియమ నిబంధనలు ఏడు కోడ్ ఆఫ్ కండక్ట్ డిసిప్లిన్ ననుసరించి సస్పెన్షన్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్‌కు గురైన సుబ్బారావు స్థానంలో పామర్రు ఎపిఎం సిహెచ్. తిరుపతయ్యకు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని కలెక్టరు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఇకెవైసిని త్వరగా పూర్తి చేయాలి

**ఆత్మ డైరెక్టర్ డి.ప్రమీల**

**ప్రజాశక్తి - గుడివాడ**

రైతులు ఈ క్రాఫ్, ఈ -కేవైసి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు సంచాలకులు, ఆత్మ డైరెక్టర్ డి ప్రమీల అన్నారు. గురువారం నందివాడ మండలంలో ఈ క్రాప్ నమోదు పై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిషనరేట్



మినుము పైరును పరిశీలిస్తున్న ప్రమీల

కార్యాలయం నుంచి వచ్చిన ఆమె మండలంలోని చిన్నలింగాల, పెదలింగాల, చేదుర్తిపాడు, వొద్దులమెరక , పుట్టగుంట. జనార్దనపురం, కుదరవల్లి గ్రామాల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి ఈ క్రాప్ నమోదు పై తనిఖీ చేశారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో ఆన్లైన్‌లో నమోదు చేసిన పంట సరైందో లేదో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ అపరాలలో బూడిద, సీతాఫలం, పల్లాకు, తెల్లదోమ, తామర పురుగులు పైరుపై ఆశించినట్లు గమనించామన్నారు. వీటి నివారణకు లీటరు నీటికి 2 ఎం.ఎల్ హెక్సకోనజోల్, 1 గ్రాము ఎసిఫేట్, 2 యం.ఎల్ ట్రైయాజోఫాస్ మందులను పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.రమాదేవి, మండల వ్యవసాయ అధికారి ఎం.శ్రీధర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లు , రైతులు పాల్గొన్నారు.

## ముస్లింమైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత : కైలే

**ప్రజాశక్తి-పమిడిముక్కల**

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే



ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న ముస్లిం మైనార్టీల నాయకులు

అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని అలినాకిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం మైనార్టీల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ముస్లింలకు ప్రత్యేకమైన కేటాయింపులు చేశారన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలని సంకల్పంతో నవరత్నాలను ప్రవేశపెట్టి న్యాయం చేస్తున్నారన్నారు. నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను పూర్తిగా మార్చివేశారన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, జగనన్న చేయూత వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకంలోభాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మీర్జా దినాయత్ ఆలీ, జిలానీ, కుమురాలి, వైసిపి నాయకుడు కనుమూరు వెంకటేశ్వరరావు, కొడాలి రాంబాబు, గ్రామ కార్యదర్శి తాళ్లూరు వెంకటరమణ, మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ ఎక్స్‌పో ప్రారంభం




**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ :** బెంగుళూరుకు చెందిన రియో, క్యూజర్ టెక్నాలజీస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బెంజి సర్కిల్ సమీపంలో గల వేదిక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో-2023 గురువారం ప్రారంభమైంది. ఇస్కాన్ ప్రెసిడెంట్ చక్రదరి దాస్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు మంచి వ్యక్తిత్వం, సమర్థతను కలిగి ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి తమవంతు చేయూత అందించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలంటే కాలాను గుణంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే సంస్థల ఎంపిక చాలా కీలకమన్నారు. ఉన్నత విశ్వవిద్యాలయాలుగా ఉన్న బెంగుళూరుకు చెందిన ఎంఎస్ రామయ్య విశ్వవిద్యాలయం, నిట్టే మీనాక్షి, సి యం ఆర్ విశ్వవిద్యాలయం, ఆచార్య వంటి ప్రముఖ సంస్థలను ఒక వేదికపైకి తీసుకువచ్చి విద్యార్థులకు కావాల్సిన సమాచారం తో పాటు కెరీర్ గైడెన్స్ ఇచ్చేందుకు ఎడ్యుకేషన్ ఎక్స్ పో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. దీని ద్వారా వారి అభిరుచులకు అనుగుణంగా కోర్సు , విద్యాసంస్థను ఎంపిక చేసుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎక్స్ పో ని సందర్శించి ఆయా సంస్థల ప్రతినిధుల నుంచి తమకు కావాల్సిన వివరాలు సేకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ పో నిర్వహకులైన రియో టెక్నాలజీస్, క్యూజర్ టెక్నాలజీస్, బెంగుళూరు స్టడీస్ మేనేజింగ్ డైరెక్టర్ లు వినయ్ రమేష్, సతీష్, శారదా కాలేజి జి యం జి వి రావు, శ్రీ కష్ణ అకాడమీ డైరెక్టర్ బి కె దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మహెూత్సవాల భాగంగా గురువారం ఆలయంలో జరిగిన పూర్ణాహుతి కార్యక్రమాలతో పెద్ద తిరునాళ్ళ ఉత్సవాలు ముగిశాయి. ముందుగా కలశ పూజలు, రక్షాబంధనం వంటి పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు పురోహితులు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు దంపతులు, ఆలయ వేద పండితులు కిరణ్ శర్మ లక్ష్మణ్ శర్మ, దిలీప్ కుమార్ శర్మల వేదమంత్రోచరణ లతో పురోహితులు ఆంజనేయ శర్మ, అర్చకులు రమణ గోపిల ఆధ్వర్యంలో మేళా తాళాలతో పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవాలు, కళ్యాణ మహెూత్సవాలు, దీక్ష స్వాముల దీక్షలు ప్రశాంతంగా ముగిసినందున శాంతి సంరక్షణ కోసం ఈ పూర్ణాహుతి కార్యక్రమాలను జరిపారు. ఈసందర్భంగా అమ్మవారి, స్వామి వారి వంశీయులను ఆలయ అధికారులు నూతన వస్త్రాలతో సత్కరించారు. కొంతమంది దీక్ష స్వాములు అమ్మవారికి తిరుముడులు సమర్పించి దీక్షను విరమించారు. చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కు బడులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు, భక్తులకు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం తొలగింపు

**ప్రజాశక్తి-విజయవాడ :** నగరంలోని సయ్యద్ గులాబ్ వీధిలోని డోర్ నెంబర్ 9-64-16, 9-64-17, 9-63-47 గల అదనపు అక్రమ నిర్మాణాలను నగరపాలక సంస్థ అధికారులు కూల్చివేశారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ , డిప్యూటీ సిటీ ప్లానర్ , టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సిబ్బంది అదనపు అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లయితే చట్టపరమైన చర్యలతో పాటు కూల్చి వేయడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు.

## దుర్గగుడి చైర్మన్‌కు సత్కారం

**ప్రజాశక్తి-వన్‌టౌన్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకిలాద్రి ట్రస్ట్ బోర్డు నూతన చైర్మన్‌గా నియమితులైన కర్నాటి రాంబాబుని కొండ దిగువ కనక దుర్గానగర్ నందు గల కనకదుర్గా మల్లేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు పుష్ప గుచ్చం అందించి దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమములో బోర్డు మెంబర్లు, ఆటో యూనియన్ సభ్యులు కుమార్, ట్రేడ్ యూనియన్ వైఎస్ఆర్‌సిపి నగర అద్యక్షులు విశ్వనాథ రవి మరియు ఆటో డ్రైవర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 11న ఎల్‌బిఆర్‌సిఈలో గ్రాండ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**ప్రజాశక్తి-మైలవరం :** స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల గ్రాండ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఈనెల 11వ తేదీన కళాశాలలో జరుగుతాయని ఆ కళాశాల చైర్మన్ లక్కిరెడ్డి. జయప్రకాష్ రెడ్డి గురువారం తెలిపారు.180 మంది విద్యార్థులతో మొదలైన లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రస్తుతం ఐదు వేల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. త్వరలో యూనివర్సిటీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ వేడుకలకు పూర్వం విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, పాల్గొనాలని సూచించారు.

# మోడీ విధానాల వల్లే సంక్షోభంలో రైతాంగం

- అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు వై. కేశవరావు



మాట్లాడుతున్న వై.కేశవరావు

**ప్రజాశక్తి-మైలవరం :** ప్రధాని నరేంద్ర మోడి అనుసరిస్తున్న విధాన వల్లే రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది అని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు వై. కేశవరావు అన్నారు. 'రైతాంగ సమస్యలను. పరిష్కార మార్గాలు' అనే అంశంపై స్థానిక వ్యవసాయ మార్కెట్టు యార్డు ఆవరణలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో వుందని, దీని ప్రభావం ఎ.పిలో కూడా వుందన్నారు. రైతాంగ సమస్యలపై రైతులందరూ ఐక్య పోరాటాలకు సిద్దంగా వుండాలని పిలుపునిచ్చారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఎ.పిలో రైతు పండించిన ధాన్యాన్ని సొసైటీల ద్వారా కొనుగోలు చేశారని, ఆ ధాన్యానికి నేటి వరకూ రైతులకు డబ్బులు అందకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మార్కెట్టు యార్డులలోని నిల్వ వుంచి, కాలయాపన చేస్తూ రైతులకు డబ్బులు చెల్లించడంలేదన్నారు. ఎరువులు, పురుగు మందుల దరలు విపరీతంగా పెరిగాయని, అప్పు చేసిన రైతులకు తీవ్ర నష్టాలే ఎదురవుతున్నాయన్నారు. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.సూర్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, పి.వి ఆంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి, మైలవరం, రెడ్డిగూడెం మండలాలకు చెందిన రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ హుండీ ఆదాయం రూ 2 .33 కోట్లు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ హుండీ లెక్కింపు కార్యక్రమంలో మహా మండపం ఆరవ అంతస్తులో గురువారం నిర్వహించారు. మొత్తం 41 హుండీలలోని 15 రోజులకు గాను నగదు రూ. 2,33,26,526 లు, బంగారం 728 గ్రాములు, వెండి 5 కేజీల 210 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. ఆన్‌లైన్ నందు ఈ-హుండీ ద్వారా రూ. 31,056లు విరాళంగా భక్తులు చెల్లించుకొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబా బు, పాలకమండలి సభ్యులు కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకష్ణ , బచ్చు మాధవీ కష్ణ, నిడమానూరి కల్యాణి, నంబూరి రవి మరియు చింకా శ్రీనివాసరావు విచ్చేసి హుండీ లెక్కింపును పర్య వేక్షించారు.

## రైతులకు చేతిసంచుల అందజేత

**ప్రజాశక్తి -తిరువూరు :** తిరువూరు మండలం లక్ష్మీపురం ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘం పరి ధిలోని రైతులకు చేతి సంచులను సంఘ చైర్మన్ తాళ్లూరి నవీన్ కుమార్ గు రువారం సంఘ ఆవరణలో అందజే శారు. జిల్లా సహకార కేంద్రబ్యాంక్ చై ర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ఈసంవ త్సరం నూతనంగా సంఘ పరిధిలో ఉన్న ప్రతి రైతుకు, ప్రతి సభ్యుడికి ఈసంచులను ఉచితంగా అందచేయా లనీ నిర్ణయించారాని నవీన్ తెలిపారు. రైతులకు సహకార సంఘాల సేవలు అందజేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమ న్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈ ఓ బొల్లినేని రఘురామ్, సిబ్బంది, రైతు లు పాల్గొన్నారు..

## ఉషోదయ స్కూల్ విద్యార్థుల విరాళం

**ప్రజాశక్తి-కంచికచర్ల :** కంచికచర్ల ఉషోదయ స్కూల్ విద్యార్థులు న్యూ లైట్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ డిసేబుల్ సంస్థ కు 74 వేల రూపాయల నగదు విరాళం అందజేశారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కుర్రా కిరణ్ కుమార్ చేతులు మీదుగా సంస్థ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుర్రా హరీషా, ప్రిన్సిపాల్ కుర్రా నరేంద్ర, సిబ్బంది రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు

# ప్రజలపై పన్నుల భారాలు తగ్గించాలి : సిపిఎం

**ప్రజాశక్తి-సింగ్‌నగర్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు అన్నారు. విజయవాడ వాంబే కాలనీలో గురువారం ప్రజా సమస్యలపై సిహెచ్ బాబురావు ఆధ్వర్యంలో సిపిఎం బృందం పర్యటించింది. స్థానికులు తమ సమస్యలను బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబురావు మాట్లాడుతూ పేద ప్రజలపై నీటి పన్ను, చెత్త పన్ను, అధికంగా కరెంట్ బిల్లులు, అధిక ధరలు, గ్యాస్ డీజిల్ పెట్రోల్ ప్రతిదీ అధికంగా పన్నులు పేదలపై వేసి వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. జక్కంపూడిలో ప్రతి ఇంటికి 50 వేల రూపాయలు కట్టించుకుని నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకు పట్టాలివ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తోందని, కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని ఏదో ఒక వంక చెప్పి సంక్షేమ పథకాలు కట్ చేస్తున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో పేదవాడు బతకడానికి వీలు లేక అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద ప్రజలపై మోపుతున్న అధిక పన్నుల భారాన్ని తగ్గించి ఇల్లు లేని పేదవారికి పట్టాలు ఇవ్వాలని, నీటి పన్ను చెత్త పనులు రద్దు చేయాలని అన్నారు. ఆయన వెంట సిపిఎం పార్టీ నాయకులు బి రమణ రావు, షేక్ పీరు, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

# కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, బడ్జెట్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కోటా కృష్ణ మాట్లాడుతూ బడ్జెట్‌లో వ్యవసాయం, ఎరువులు, మహాత్మ గాంధీ జాతియ ఉపాధి హామీ పథకం, ఆహార సరఫరా ధాన్యం కొనుగోలు గహ నిర్మాణాలు వంటి వాటికి కోత విధించారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలను కొట్టి బడా పారిశ్రామిక వ్యక్తులకు దోసి పెట్టేదిలా బడ్జెట్ ఉందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కావాలని బిజెపి పాలిత రాష్ట్రాలకు నిధులు కేటాయింపులు ఇచ్చి, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రానికి నిధులు కేటాయింపు లేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు, పోలవరం ప్రాజెక్టు, ఐఐటి, విశాఖ రైల్వే వంటి వాటి వూసే కేంద్ర బడ్జెట్ లో లేదన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటమే ధ్యేయంగా బడ్జెట్ ఉందని, ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి సిపిఎం పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు షేక్ గౌస్ మీయా, దంతాల రాజేశ్వరి, షేక్ మీరా సాహెబ్, రాంప్రసాద్, షేక్ బడే మియా కాకనబోయిన సుబ్బారావు, కరీమా, మరిదాసు తదితరులు పాల్గొన్నారు.


నిరసన చేస్తున్న సిపిఎం నాయకులు